క్లుప్తంగా

వరద బాధితులకు పొంగిలేటి సాయం



సరుకులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

పాల్వంచరూరల్: మండల పరిధిలోని ఉల్వనూరు గ్రామంలో వరద బాధితులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుమారు రూ.2లక్షల విలువ చేసే సరుకులను పంపించారని వాటిని వరద బాధిత కుటుంబాలకు పంపిణీ చేసినట్టు డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఉల్వనూరు గ్రామంలోని వరద బాధిత కుటుంబాలకు దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, ఊకంటి గోపాల్‌రావు, అల్లి మురళి, పెద్దబాబు, చీకటి కార్తీక్, వెంకటాచారి, తుమ్మల శివారెడ్డి, వాసం మంగయ్య ఉన్నారు.



సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

జూలూరుపాడు: ఖమ్మం మున్నేరు వాగు పరీవాహక ప్రాంతంలోని వరద బాధితులకు బైబిల్ మిషన్–హెల్పింగ్ హ్యాండ్స్ జూలూరుపాడు పాస్టర్ ఎస్.సుభాకర్, వినోభానగర్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ ఎస్.మహేష్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుజీవరాజు, శ్రీకాంత్, కరుణాకర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి మేలుకొలుపు యాత్ర



ప్రచార పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

పాల్వంచరూరల్: రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ నెల 19 నుంచి ప్రారంభంకానున్న మేలుకొలుపు యాత్రను మాదిగలు విజయవంతంచేయాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. యాత్రకు సంబంధించిన ప్రచారపత్రాలను హైదరాబాద్‌లో మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్ నివాసంలో మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవితో కలిసి విడుదల చేశామన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

ఇల్లెందు: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి, సుస్థిర సాధనకు తన వంతు విశేషంగా కృషి చేశాడని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌ఏ.నబీ అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన సంతాప సభలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, కిరణ్, మోహన్‌రావు, సంధ్య, లక్ష్మీ, వెంకటమ్మ, రాజమొగిలి, సోమలక్ష్మి పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన బాసిబోయిన సాయికృష్ణ మృతిచెందగా పలువురు ఆదివారం సాయికృష్ణ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్‌మీరా, మండల కార్యదర్శి ఎస్కె చాంద్‌పాషా, కంపసాటి రామయ్య, చిమట ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పొన్నెకంటి సతీష్ కుమార్, చీమలపాటి భిక్షం, అల్లాడి లింగారావు, పుల్లారావు, ముత్తినేని గోపి, పాతర్లపాటి సతీష్, ముత్తినేని గోవర్ధన్, మిర్యాల కిరణ్ కుమార్, తదితరులు ఉన్నారు. అదే విధంగా గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు కుక్కల కృష్ణయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని సీపీఐ నాయకులు పరామర్శించారు.

మైదానానికి కొత్త శోభ..

ఏ కార్యక్రమమైనా సింగరేణి జేకే హైస్కూల్ గ్రౌండ్‌లోనే..

- సదుపాయాలు కల్పిస్తున్న అధికారులు
- పెద్ద స్టేజీ, వాకర్స్ ట్రాక్, ఓపెన్ జిమ్, బాస్కెట్‌బాల్ గ్రౌండ్ ఏర్పాటు
- మరుగుదొడ్లు, తాగునీరు, సెంట్రల్ లైటింగ్ వసతుల కల్పన
- దసరా నాటికి మారనున్న రూపురేఖలు



జేకే హై స్కూల్ మైదానం



గోడ తొలగించి దారి ఏర్పాటు చేసే ప్రాంతం

ఇల్లెందు: ఇల్లెందులో ప్రభుత్వపరంగా ఆట స్థలాలు, సభలు సమావేశాలు జరుపుకునేందుకు మైదానాలు లేకపోవడంతో ఫారెస్టు, సింగరేణి గ్రౌండ్‌లమీద ఆధారపడాల్సి ఉండేది. నాలుగేళ్ల క్రితం ఫారెస్టు గ్రౌండ్‌ను కోర్టు భవన సముదాయాలకు కేటాయించారు. ఇక మిగిలింది సింగరేణి మైదానాలే. జేకే హైస్కూల్ గ్రౌండ్, 24 ఏరియా క్రీడామైదానం, సీఈఆర్ క్లబ్ మైదానాలు ఉన్నాయి. ఇందులో సీఈఆర్ క్లబ్ మైదానాన్ని మినీ స్టేడియంకు ఇవ్వగా 24 ఏరియా క్రీడా మైదానం పట్టణానికి దూరంగా ఉంటుంది. పట్టణ నడిబొడ్డున జేకే సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ ఒక్కటే అనువుగా ఉంది. ఇల్లెందులో ఏ సభ సమావేశం, ఆటా– పాటా జరిగినా ఈ మైదానంలో చేయాల్సిందే. ఇల్లెందుకు జేకే సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ గుండెకాయలా మారింది. అయితే సింగరేణి అధికారులు ఈ గ్రౌండ్‌లో సకల సదుపాయాలు కల్పిస్తున్నారు.

ఉపయుక్తంగా సింగరేణి గ్రౌండ్...

వాకర్స్ కోసం, విద్యార్థులు, క్రీడాకారుల తర్ఫీదుకు ఉపయోగంగా సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌ను ఎంపిక చేసుకుంటున్నారు. అయితే గతంలో ఈ గ్రౌండ్లో కనీస సదుపాయాలు లేవు. ప్రస్తుత వాకింగ్ ట్రాక్, విద్యుత్ లైట్లు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, నూతన స్టేజీ నిర్మాణం చేపట్టారు. సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ కోర్టు, బాస్కెట్ బాల్, వాలీబాల్, బార్‌లు, రింగులు, ఇలా పలు రకాల పరికరాలు ఉన్నాయి. అయితే వీటికి అనుబంధంగా ఓపెన్ జీమ్ ఏర్పాటు చేయాలని వాకర్స్ కోరుతున్నారు.

మరో గేట్ ఏర్పాటు చేస్తే..

ప్రధాన రహదారి వైపుకు ఒకే ఒక్క గేట్ ఉంది. పెద్ద పెద్ద సభలు, సమావేశాలు జరిగినప్పుడు అప్పటికప్పుడు గోడ కూల్చి ఆ తర్వాత మళ్లీ గోడ నిర్మించడం పరిపాటిగా మారింది. దీని వల్ల డబ్బు వృథా అవుతుంది. ఫలితంగా మరో మార్గం ఏర్పాటు చేసి గేట్ నిర్మాణం చేస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. మంత్రులు, సీఎంలు వచ్చిన సందర్భంగా సింగరేణి గ్రౌండ్‌నే ఉపయోగిస్తారు. ఆ సమయంలో జనాభా ఒత్తిడి కోసం గోడను కూల్చి వేస్తారు. ఇలా కూల్చి కట్టడం కంటే గేట్ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు.

సదుపాయాల ఏర్పాటుకు అధికారుల కృషి..



నిర్మాణంలో ఉన్న నూతన స్టేజీ



ఫ్లడ్ లైట్లు

మునుపెన్నడూ లేనంతగా సింగరేణి అధికారులు గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గ్రౌండ్‌లో నూతన స్టేజీ నిర్మాణం సాగుతోంది. గతంలో గ్రౌండ్ మధ్యలో చిన్న స్టేజీ ఉండగా దాన్ని తొలగించి అన్ని సదుపాయాలతో పెద్ద స్టేజీ నిర్మాణం చేపడుతున్నారు. ఇక ఇప్పటికే వాకర్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'ట్రాక్' నిర్మాణం పూర్తయ్యింది. ఓపెన్ జిమ్ రాబోతుంది. గ్రౌండ్‌లో అంతర్భాగంగా బాస్కెట్ బాల్ గ్రౌండ్ ఫెన్సింగ్‌తో నిర్మాణం చేస్తున్నారు. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం సదుపాయం కల్పిస్తున్నారు. ఇప్పటికే గ్రౌండ్ చుట్టూ సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేశారు. ఇదిలా ఉండగా వచ్చే విజయ దశమి నాటికి మైదానం రూపు రేఖలు మారబోతున్నాయి.

ఏ కార్యక్రమమైనా మైదానమే కీలకం



పట్టణ నడిబొడ్డున గల సింగరేణి స్కూల్ గ్రౌండ్ ఎంతో కీలకంగా మారింది. ఆటలకు, వాకింగ్‌కు, తర్ఫీదులకు ఉపయోగంగా ఉంటుంది. ప్రస్తుత జీఎం జాన్‌ఆనంద్ ప్రత్యేక దృష్టిసారించి సదుపాయాలు కల్పిస్తున్నారు. ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలి

– గోచికోండ సత్యనారాయణ, సింగరేణి ఉద్యోగి, ఇల్లెందు

సదుపాయాలతో అందుబాటులోకి..



జేకే సింగరేణి గ్రౌండ్‌లో సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల కోసం పెద్ద స్టేజీ నిర్మాణం సాగుతోంది. విద్యుత్ దీపాలు వెలుగులు విరజిమ్ముతున్నాయి. నీటి సదుపాయం, మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా ఏర్పాటవుతున్నాయి.

– నజీర్ అహ్మద్, సింగరేణి గుర్తింపు సంఘం బ్రాంచీ సెక్రటరీ, ఇల్లెందు

సమస్య పరిష్కారానికి పనిచేస్తా..

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు

సుజాతనగర్: ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని అన్నారు. మండలంలోని పాత అంజనాపురం పంచాయతీ చిమ్నా తండాలో ఆదివారం 60 కుటుంబాలకు చెందిన వారు సీపీఐ పార్టీలోకి చేరడంతో వారికి పార్టీ కండువను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ పల్లెలో ఎర్రజెండా రెపరెపలాడాలని, అత్యధిత మెజారీటీలతో గెలిపించిన ప్రజలకు అన్ని రకాల అభివృద్ధి పనులను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య దస్రు, హన్మంతు, జక్కుల రాములు, పాపారావు, దుర్గాప్రసాద్, శ్రీనివాస్,బండి రమేష్, నాగేశ్వరావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

వచ్చేనెల 2 నుంచి స్వచ్ఛతా క్యాంపెయిన్



అధికారులతో చర్చిస్తున్న జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు: కేంద్ర ప్రభుత్వం, కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో అక్టోబర్ 2 నుంచి 31 వరకు స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏరియా జీఎం జాన్‌ఆనంద్ కోరారు. ఆదివారం ఇల్లెందులోని తన చాంబర్‌లో అధికారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. 02 నుంచి 31 వరకు గుర్తించిన టార్గెట్‌ను పూర్తి చేయాలని, 17 నుంచి 27 వరకు క్లీనింగ్ చేసి భద్రపర్చటం లాంటి అంశాలు ఉన్నాయన్నారు ఈ సమావేశంలో నాయకులు ఎస్‌ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణమోహన్, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డీజీఎం(సివిల్) రవికుమార్, అధికారులు ధనుంజరెడ్డి, పులి పూర్ణచందర్, క్రిష్టఫర్, నాగరాజు నాయక్, దిలీప్‌కుమార్, నాగేశ్వరరావు, శివకుమార్ పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్'ను జయప్రదం చేయండి



సంతకాలు సేకరిస్తున్న ఇఫ్టూ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): తెలంగాణ భవన ఇతర నిర్మాణ, సంక్షేమ బోర్డ్ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని, పలు సమస్యల పరిష్కారానికి ఈ నెల 18న నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు, జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా బీఓసీ జిల్లా కన్వీనర్ రావురి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... సంక్షేమ బోర్డు నుంచి కార్మికులకు అమలు చేసే వాటిని ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించేందుకు టెండర్లు పిలిచిందని తక్షణమే ఈ టెండర్లను రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి



మాట్లాడుతున్న తుపాకుల నాగేశ్వరరావు

టేకులపల్లి: పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని, గృహాలు కోల్పోయిన వారికి తక్షణమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం టేకులపల్లిలో జరిగిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎకరానికి రూ.30 వేల పంట నష్ట పరిహారం, నూతనంగా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. వరదలలో మరణించిన వారికి రూ.25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట రుణమాఫీలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనత వైఖరితో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఈ ఆత్మహత్యలు ప్రభుత్వ హత్య లేనని ఆరోపించారు. రూ.2 లక్షల రూపాయలు రుణాలు మంజూరు కానీ రైతాంగానికి వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ప్రసాద్, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, బానోతు వెంకట్రాం, ధరావత్ వెంకన్న, సూరయ్య, వినోద్ పాల్గొన్నారు.

పెండింగ్ డీఏ, పీఆర్‌సీలను వెంటనే ఇవ్వాలి



పాల్వంచ: మాట్లాడుతున్న లక్ష్మణ్ నాయక్



సూపర్‌బజార్(కొత్తగూడెం): పతాకవందనం చేస్తున్న నాయకులు

పాల్వంచ: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీలను వెంటనే అందించాలని టీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఆదివారం నవభారత్ వద్ద టీటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను జిల్లా అధ్యక్షుడు భూక్యా శంకర్ నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మణ్‌నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్ర సాధనలో కీలకభూమిక వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రుణమాఫీ రూ.2లక్షలు అవకాశం కల్పించాలన్నారు. సీపీఎస్ స్థానంలో ఓపీఎస్ విధానాన్ని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోతు రాంబాబు నాయక్, వ్యవస్థాపకులు డి.ప్రేమ్‌చంద్ నాయక్, రాష్ట్ర నాయకులు శోభన్, హాతిరాం, రత్నాకర్, శంకర్, రమేష్ బాబు, బన్సీలాల్, బాలు, మురళీ, రవి, సురేష్, రాంజీ, ఫుల్ సింగ్, గోపి, రాంకిషన్, సక్రాం తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌బజార్(కొత్తగూడెం): టీటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కలెక్టరేట్ ధర్నాచౌక్‌లో నిర్వహించారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్య శంకర్ నాయక్ నేతృత్వంలో వేడుకలు జరిగాయి. వ్యవస్థాపక అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ముఖ్య అతిధిగా హాజరై పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రేమ్‌చంద్, శోభన్, హాతీరాం, రత్నాకర్, శంకర్, రమేష్‌బాబు, బన్సీలాల్, బాలు, మురళి, రవి, సురేష్, రాంజీ పాల్గొన్నారు.

ఓటీపీ చెప్పి సిలిండర్ పొందాలి

పాల్వంచ: ప్రతీ వినియోగదారుడు గ్యాస్ సిలిండర్ బుక్ చేశాక, రిజిస్టర్ మొబైల్‌కు వచ్చే ఓటీపీ విధిగా డెలివరీ బాయ్స్‌కి చెప్పి సిలిండర్‌ను పొందాలని హెచ్‌పీ గ్యాస్ మేనెజర్ అనంతుల లక్ష్మీనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేవైసీ, సెఫ్టీ తనిఖీలు కూడా వారితో చేయించుకోవాలని, ఉచితంగా వారు తనిఖీ చేస్తారని పేర్కొన్నారు.

విశ్వేశ్వరయ్య ఆశయాలు సాధించాలి



పాల్వంచ: మాట్లాడుతున్న సీఈ వెంకటేశ్వరరావు



ఇల్లెందు: ఇంజనీర్లను సత్కరిస్తున్న జీఎం

పాల్వంచ: ఇంజనీరింగ్ రంగంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆశయాలు సాధించాలని కేటీపీఎస్ 7వ దశ సీఈ పి.వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి, ఇంజనీర్స్ డే పురస్కరించుకుని కర్మాగారంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో అనేక సంస్కరణలకు ఆద్యుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈలు ఎం.శ్రీనివాసరావు, కిరణ్‌కుమార్, పలువురు ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఆదివారం ఏరియా జీఎం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎస్‌ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణమోహన్, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డీజీఎం(సివిల్) రవికుమార్, అధికారులు ధనుంజరెడ్డి, పులి పూర్ణచందర్, క్రిష్టఫర్, నాగరాజు నాయక్, దీలీప్‌కుమార్, నాగేశ్వరరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల్లో పూజలు, అన్నదానాలు



టేకులపల్లి: గణపతి మండపం వద్ద నిర్వహిస్తున్న హోమం



పాల్వంచ: నృత్యం చేస్తున్న విద్యార్థులు



ఇల్లెందురూరల్: జగదాంబగుంపులో..



జూలూరుపాడు: అన్నదానం ప్రారంభిస్తున్న ఎస్సై రాణాప్రతాప్



టేకులపల్లి: గణేష్ శోభాయాత్ర..



జూలూరుపాడు: కోయకాలనీలో..

జూలూరుపాడు: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లోని గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూలూరుపాడు, సురారం శ్రీసీతారామాలయాల్లోని గణేష్ మండపాల వద్ద జ్యోతిలింగార్చన పూజలు జరిగాయి. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాళ్లూరి వెంకటేశ్వరరావు, ప్రవీణ్, జగదీష్, కొమ్మినేని కృష్ణయ్య, తూము కోటయ్య, కంచర్ల హరీష్, దుద్దుకూరి సుమంత్, నున్నా రంగారావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, మర్రి నరసింహారావు పాల్గొన్నారు. అదేవిధంగా నవరాత్రి ఉత్సవాల్లో మండపాల్లో పూజలు అందుకున్న గణేష్ విగ్రహాలు గంగమ్మతల్లి ఒడిలో నిమజ్జనం అయ్యేందుకు బయలుదేరి వెళ్లాయి. ఈ సందర్భంగా మేళతాళాలు, బాణాసంచాలతో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై బి.రాణా ప్రతాప్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇల్లెందురూరల్: మండలంలోని జగదాంబగుంపు, సుభాష్‌నగర్, విజయలక్ష్మినగర్ తదితర గ్రామాలలో భక్తులకు అన్నప్రసాదం అందించారు. కొమరారం గ్రామంలో మండపం వద్ద హోమం చేశారు.

టేకులపల్లి: మండలంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు జరుపుకుంటున్నారు. ఆదివారం తొమ్మిదోరోజు సందర్భంగా టేకులపల్లి సెంటర్‌లోని వినాయక మండపంలో హోమం పూజ నిర్వహించారు. బస్టాండ్‌సెంటర్, వెంకట్యాతండా, కొప్పురాయి తదితర గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోయగూడెం పంచాయతీ బావోజీతండా గ్రామంలో వినాయకుడిని ఘనంగా ఊరేగించి నిమజ్జనానికి తీసుకెళ్లారు.

పాల్వంచ: పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీ గణేష్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం నందు ఆదివారం రాత్రి చిన్నారులు కూచిపూడి నృత్యాలతో అలరించారు. నిర్వాహకులు చావా శ్రీనివాస్, దొప్పలపూడి సురేష్, సీతారామయ్య, ప్రకాష్, బాలకృష్ణారెడ్డి, అజయ్ బాబు, సందీప్, నాదెళ్ళ వేణు పాల్గొన్నారు. వర్తక సంఘ భవనం నందు విఘ్నేశ్వర స్వామి పందిరి వద్ద మెగా తాంబోల నిర్వహించారు. ఇందులో గెలుపొందిన 15 మందికి వెండి లాకెట్‌లను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్ష్మీ, గూడెపు రాజు, పబ్బతి ప్రవీణ్, చిరునోముల ప్రసాద్, పెండ్యాల సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.